epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 16 | శుక్రవారం, 12 డిసెంబర్ 2025



**హైదరాబాద్, మన చౌరాస్తా :** రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో గురువారం తొలి విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభమై మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ కొనసాగింది. ఒంటి గంటవరకు లైన్‌లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. అనంతరం కౌంటింగ్ ప్రారంభించారు. జనగామ జిల్లాలో 87.33 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 82.26, ఆసిఫాబాద్ జిల్లాలో 77.07, పెద్దపల్లి జిల్లాలో 82.27, సంగారెడ్డి జిల్లాలో 84.71, హనుమకొండలో 81.39, నల్లగొండ 81.63, ఖమ్మం జిల్లాలో 86.95, సూర్యాపేట జిల్లాలో 89.69, మహబూబ్ నగర్ జిల్లాలో 83.04, మహబూబాబాద్ 86.99, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 78.58, భద్రాద్రి కొత్తగూడెం 71.79 శాతం పోలింగ్ నమోదైంది. ముందుగా వార్డుల కౌంటింగ్ చేశారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థుల కౌటింగ్ ప్రారంభించారు. ఎక్కువ చోట్ల అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్న సర్పంచ్, వార్డుల అభ్యర్థులు జోరు కొనసాగించారు. ఆ తర్వాత బీఆర్ఎస్ మద్దతు ఉన్న అభ్యర్థులు గెలిచారు. అక్కడక్కడ స్వతంత్ర అభ్యర్థులు సత్తా చాటారు.




# తొలి దశ.. అంతా..

# నిమ్మళం

2 లో

మొదటి విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

అధికార కాంగ్రెస్ మద్దతు అభ్యర్థుల హవా

సర్పంచ్, వార్డుల సభ్యులుగా ఘన విజయం

సత్తాచాటిన బీఆర్ఎస్ మద్దతు అభ్యర్థులు





# అంతా నిమ్మలం..!



- మొదటి విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం
- అధికార కాంగ్రెస్ మద్దతు అభ్యర్థుల హవా
- సర్పంచ్, వార్డుల సభ్యులుగా ఘన విజయం
- సత్తాచాటిన బీఆర్ఎస్ మద్దతు అభ్యర్థులు

**హైదరాబాద్, మన చౌరాస్తా :** రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో గురువారం తొలి విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభమై మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ కొనసాగింది. ఒంటి గంటవరకు లైన్‌లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. అనంతరం కౌంటింగ్ ప్రారంభించారు. జనగామ జిల్లాలో 87.33 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 82.26, ఆసిఫాబాద్ జిల్లాలో 77.07, పెద్దపల్లి జిల్లాలో 82.27, సంగారెడ్డి జిల్లాలో 84.71, హనుమకొండలో 81.39, నల్లగొండ 81.63, ఖమ్మం జిల్లాలో 86.95, సూర్యాపేట జిల్లాలో 89.69, మహబూబ్ నగర్ జిల్లాలో 83.04, మహబూబాబాద్ 86.99, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 78.58, భద్రాద్రి కొత్తగూడెం 71.79 శాతం పోలింగ్ నమోదైంది. ముందుగా వార్డుల కౌంటింగ్ చేశారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థుల కౌటింగ్ ప్రారంభించారు. ఎక్కువ చోట్ల అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్న సర్పంచ్, వార్డుల అభ్యర్థులు జోరు కొనసాగించారు. ఆ తర్వాత బీఆర్ఎస్ మద్దతు ఉన్న అభ్యర్థులు గెలిచారు. అక్కడక్కడ స్వతంత్ర అభ్యర్థులు సత్తా చాటారు.




## ప్రశాంతంగా మొదటి విడత పోలింగ్

- హనుమకొండ జిల్లాలో 83. 95 శాతం పోలింగ్
- వివరాలు వెల్లడించిన కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ, మన చౌరాస్తా :** పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ జిల్లాలోని మూడు మండలాల్లో గురువారం ప్రశాంతంగా ముగిసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శబరీష్ తెలిపారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో గురువారం ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ కావడంతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భీమదేవరపల్లి మండలంలో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు 21.73 పోలింగ్ శాతం నమోదు కాగా ఎల్కతుర్తి మండలంలో 18.66 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో 15.39 పోలింగ్ శాతం నమోదయింది. అదేవిధంగా ఉదయం 11 గంటల వరకు భీమదేవరపల్లి మండలంలో పోలింగ్ శాతం 55.46 నమోదు కాగా, ఎల్కతుర్తి మండలంలో 50.18 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో పోలింగ్ 43.49శాతం నమోదయింది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు భీమదేవరపల్లి మండలంలో 82.61 పోలింగ్ శాతం నమోదవగా, ఎల్కతుర్తి మండలం లో 86.17 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో 72.75 పోలింగ్ శాతం నమోదయిందన్నారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడతలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడు మండలాలకు సంబంధించి మొత్తం 83.95 పోలింగ్ శాతం నమోదైనట్లు వెల్లడించారు. మూడు మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా సాగినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సాగినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్త్ నిర్వహించారు.

### మండలాల వారీగా..

భీమదేవరపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 40,897 మంది ఉండగా, 33,783 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.61 శాతం నమోదు అయింది. ఎల్కతుర్తి మండలంలో మొత్తం ఓటర్లు 31915 మంది ఉండగా, 37,621 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.55 శాతం నమోదు అయింది. కమలాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 55,839 మంది ఉండగా, 46,599 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.45 శాతం నమోదు అయినట్లు కలెక్టర్ వెల్లడించారు.







## 87.33 శాతం ఓటింగ్

### జనగామ జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తి చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గురువారం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్, రఘునాథపల్లి, జాఫర్‌గఢ్, లింగాలగణపురం మండలంలో 87.33 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ఈ నెల 14, 17వ తేదీల్లో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను కూడా అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని కోరారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీపీ

**హనుమకొండ, మన చౌరాస్తా :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గురువారం జరుగుతున్న గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ పరిశీలించారు. నమలికొండ, జఫర్‌గఢ్, ఇల్లందు, పర్వతగిరి, కల్లెడ, వడ్లకొండ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరుతెన్నులపై పోలీసు కమిషనర్ అధికారులతో క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కమిషనర్ అధికారులకు పలు సూచన సలహాలు అందజేశారు. సీపీ వెంట డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, ఏసీపీ వెంకటేష్, నర్సయ్య, నాగయ్య తో పాటు స్థానిక ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు ఉన్నారు.

# కాంగ్రెస్‌తోనే పల్లెల్లో ప్రగతి

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, మన చౌరాస్తా :** కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన అభ్యర్థులు గెస్తే పల్లెల్లో ప్రగతి జరుగుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. పాలకుర్తి మండలంలోని నారాబోయినగూడెం, వావిలాల, హట్యా తండా, మల్లంపల్లి, దుబ్బతండా, టీఎస్‌కే తండా, మేకల తండాలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులకు గెలిపిస్తే పల్లెలు అభివృద్ధి పథంలో ఉంటాయన్నారు. ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే అధోగతి పాలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.





# 'బబ్బూరి' ఇంటింటి ప్రచారం

**దేవరుప్పల, మన చౌరాస్తా :** దేవరుప్పుల మండలం పెద్దమాడుర్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పానుగంటి గిరి గెలుపు కోసం ఆ పార్టీ జిల్లా నేత బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ విస్తృత ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించినందున స్థానిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కష్టాలు అన్ని ఇన్ని కావని, ఇప్పటికీ వరకు రైతు భరోసా, రైతు రుణమాఫీ ఇవ్వలేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే పెద్దమాడూరుకు కావాల్సిన వసతులు కల్పించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్ద మాడుర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్, రసులబాద్, రామ్ సాగర్, గురువన్నపేట, పోసానిపల్లి, తపస్ పల్లి, కొమరవెల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుత ప్రచారం నిర్వహించింది. ఈ నెల 17న జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలోనూ సర్పంచ్, వార్డు మెంబర్లు బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థలను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తాడెం రంజిత కృష్ణమూర్తి, కందుకూరి సిద్దలింగం గుప్తా, బురగోని తిరుపతి గౌడ్ మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాలతో బీఆర్ఎస్ పార్టీ నాయకులను కలవడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నియమించిన సర్పంచు అభ్యర్థుల కోసం ప్రతి గ్రామానికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు అంకుగారి శ్రీధర్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# పోలింగ్ సరళిని పరిశీలించిన అబ్జర్వర్

**వరంగల్, మన చౌరాస్తా :** పంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ నిర్వహణలో భాగంగా గురువారం సాధారణ ఎన్నికల అబ్జర్వర్ బాల మాయాదేవి ఓటింగ్ కేంద్రాలను పరిశీలించారు. వర్ధన్నపేట మండలంలో కట్రియాల, ఉప్పరపల్లి, నల్లబెల్లి గ్రామాలు, పర్వతగిరి మండలంలోని వడ్లకొండ, పర్వతగిరి కళ్ళెడం, అన్నారం షరీఫ్, గ్రామాలు, రాయపర్తి మండలంలోని రామన్నగూడెం, మైలారం, కొండూర్, తిరుమలయపల్లి, రాయపర్తి లలో చేసిన పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ సరళిని పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన హరిత పోలింగ్ బూతులను సందర్శించి పర్యావరణాన్ని పరిరక్షించుటలో భాగంగా హరిత పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడంపట్ల అబ్జర్వర్ అభినందించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, పర్యావరణ హిత చర్యలు, ఓటర్లకు అందుబాటులో ఉంచిన సౌకర్యాలు వంటి అంశాలను సమీక్షించి, పోలింగ్ శాంతియుతంగా, సజావుగా సాగేందుకు అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు అందజేశారు. అబ్జర్వర్ వెంట జిఎం ఇండస్ట్రియల్ నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాం

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** గ్రామపంచాయతీ ఎన్నికలలో నక్కవానిగూడెం గ్రామంలో సీపీఎం పార్టీ ప్రజా సంఘాలు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి బోడపట్ల బాలరాజు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి కోరారు. గురువారం బోడపట్ల బాలరాజ్ గెలుపును కాంక్షిస్తూ గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనకా రెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామంలో గత పది సంవత్సరాలుగా అనేక ప్రజా సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గడిచిన పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ నుండి గెలుపొందిన వ్యక్తులు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ఉండడంవల్ల 20 సంవత్సరాల గ్రామ అభివృద్ధి వెనక్కు పోయిందన్నారు. గ్రామంలో పెన్షన్లు రాక అనేక మంది వృద్ధులు వికలాంగులు వితంతువులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామానికి ఒక్క ఇందిరమ్మ ఇల్లు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రామంలో కోతులు కుక్కలు బెడదతో ప్రజలు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాటి సమస్యను పరిష్కరించడానికి సిపిఎం కృషి చేస్తుందన్నారు. బోడపట్ల బాలరాజ్ సిపిఎం బలపరిచిన అభ్యర్థిగా బ్యాట్ గుర్తుతో ప్రజల ముందుకు వస్తున్నాడని అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి బోడపట్ల బాలరాజ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కమిటీ సభ్యులు పర్వతం నరసింహులు, ఆరవ వార్డు అభ్యర్థి గోలకొండ ఈదమ్మ, బుచ్చమ్మ, హరి స్వర్ణ, కవిత, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకెళ్తున్న రాజశేఖర్



**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండల కేంద్రంలో పంచాయతీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. అధికార ప్రతిపక్ష పార్టీలకు దీటుకు స్వతంత్ర అభ్యర్థి ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ సందర్భంగా రాజేశేఖర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు పార్టీలకు అతితంగా ఈసారి చదువుకున్న యువకునికి అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నారని, ప్రతి విషయంలో ముందుండి గ్రామ పంచాయతీని నడిపే ధైర్యం ఉండే వాళ్ళని ఎన్నుకోవాలని అనుకుంటున్నారని, పార్టీ లు కాకుండా ప్రజల కోసం ఉండే వారిని ఎన్నుకుంటారని అన్నారు.

# కౌంటింగ్ కేంద్రాలను చెక్ చేసిన వరంగల్ కలెక్టర్

**వరంగల్, మన చౌరాస్తా :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద, దివిటిపల్లి గ్రామాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా, సక్రమంగా ముగిసిన తీరు గురించి అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఓటర్ల సౌకర్యాలు, పోలింగ్ బృందాల విధుల నిర్వహణ, భద్రతా చర్యలను సమీక్షించి సంబంధిత సిబ్బందిని అభినందించారు. తరువాత కలెక్టర్ కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించి, ఓట్ల లెక్కింపు ప్రతి దశలో పారదర్శకత, ఖచ్చితత్వం, నిబంధనల కట్టుదిట్టమైన అమలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఎటువంటి తప్పిదం లేకుండా అమలు చేయాలని, లెక్కింపులో ఏవైనా సందేహాలు తలెత్తకుండా అధిక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్ ఉన్నారు.









# కొమురవెల్లి మల్లన్నకు వెండి వస్తువులు



**కొమురవెల్లి, మన చౌరస్తా** : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయానికి అమీన్‌పూర్‌కు తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి 500 గ్రాముల వెండి వస్తువులను బహూకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి టంకశాల వెంకటేష్‌కు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొమరవెల్లి మల్లన్న మా ఇంటి ఇలవేల్పు అని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్, ముఖ్య అర్చకులు చిన్న మల్లికార్జున్, మనోహర్, అర్చకులు శివప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



**మద్దూరు, మన చౌరాస్తా :** మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మద్దూరు మండలం ఎస్సీ కాలనీలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కాలనీకి చెందిన చెందిన చిలుక రాజేశ్ (30) కూలీ పనులు చేస్తూ జీవనం సాగించే వాడు. కొంత కాలంగా ఇంటి వద్దనే ఉంటూ ఏం పని చేయకుండా, మద్యానికి బానిసై మనస్థాపంతో గురువారం ఇంట్లో ఉరేకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాజేశ్ భార్య చిలుక కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు. మృతుడికి భార్యతో పాటు 10 సంవత్సరాల పాప ఉంది.



# మృతురాలి కుటుంబానికి చేయూత

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** మండలంలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన రాచకొండ భూదమ్మ గత కొద్ది రోజుల క్రితం మరణించింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ఆమె కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా బొంగు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి మండలానికి సంబంధించిన ప్రజల అవసరాల గురించి బీఆర్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, ఐనాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**